క్లుప్తంగా

మంగళగిరి రూరల్ సీఐగా మల్లికార్జునరావు



మంగళగిరి: మంగళగిరి రూరల్ సీఐగా మల్లికార్జునరావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన కిషోర్‌ను పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు. మల్లికార్జునరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉత్సవ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ



మంగళగిరి: పాత మంగళగిరి జీఆర్ స్కూలు వద్ద శ్రీ బాల గణపతి ఉత్సవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్దయ్య, సంఘం ప్రతినిధులు ఊట్ల శివన్నారాయణ, మున్నంగి శేషయ్య, మంద్రు రాము, ఆకురాతి నాగేంద్రం, గంజి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

69 పరుగుల ఆధిక్యంలో ఈస్ట్ గోదావరి జట్టు



మంగళగిరి: నగర పరిధిలోని అమరావతి టౌన్‌షిప్‌లోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఏసీఏ యు అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో గురువారం రెండవ రోజు ప్రకాశం జట్టు ఈస్ట్‌గోదావరి జట్టు 69 పరుగులు ఆధిక్యం సాధించింది. ఈస్ట్ గోదావరి జట్టు 369 పరుగులకు డిక్లేర్ చేయగా అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ప్రకాశం జట్టు 59.5 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఈస్ట్‌గోదావరి జట్టు రెండవ విన్నింగ్స్‌లో 69 పరుగులు ఆధిక్యత సాధించింది.

దైవభక్తితోపాటు దేశభక్తి కూడా అవసరం



తాడేపల్లి రూరల్: నేటి తరంలో దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించేలా ప్రభుత్వాల కార్యాచరణ ఉండాలని తాళ్ళాయపాలెం శివస్వామి అన్నారు. అప్పుడే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని భరతమాత సెంటర్‌లో గతంలో రోడ్డు విస్తరణలో తొలగించిన విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు. పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివస్వామి హాజరయ్యారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్య్రం రావడానికి జరిగిన పోరాటాన్ని నేటి తరానికి వివరించాలని సూచించారు.

చర్మకార సేవా సంఘం మండల అధ్యక్షుడిగా క్రీస్తుదాసు

తాడేపల్లి రూరల్: ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులుగా బోయలపల్లి క్రీస్తుదాసును నియమిస్తూ సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు చేతుల మీదుగా ఆయన కార్యాలయంలో నియామక పత్రాన్ని క్రీస్తుదాసు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రీస్తుదాసు మాట్లాడుతూ చర్మకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు.

బహుమతులు ప్రదానం



తాడేపల్లి రూరల్: డాక్టర్ వైఎస్సార్ కేవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలను పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని కళ్ళం అంజిరెడ్డి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల్లో క్లాస్‌లో ఫస్ట్, సెకండ్ వచ్చిన వారికి ట్రస్ట్ చైర్మన్ కళ్ళం రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో ఈ బహుమతులు అందించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

తాడికొండ: తాడికొండ అడ్డరోడ్డు వద్ద మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారం గురువారం రాత్రి పోలీసులకు అందింది. దాడులు చేయగా ఒక యువకుడు చిక్కాడు. అతడి నుంచి 21 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.

మది నిండుగ.. జెండా పండుగ!

- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల పతాకాలు
- సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రముఖుల సూచన

స్వాతంత్య్ర దినోత్సవాన మువ్వన్నెలు ప్రతి వీధిలోనూ రెపరెపలాడాయి. జెండా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మది నిండుగా సంబరాలను ఆస్వాదించారు. భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు త్యాగాలు చేసిన సమరయోధులను అందరూ స్మరించుకున్నారు. వారి స్ఫూర్తితో తరతరాలు సగర్వంగా ముందుకు సాగాలని ప్రముఖులు సూచించారు.



మంగళగిరి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ అలీంబాషా తదితరులు



మంగళగిరిలోని మైనార్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్..



మంగళగిరి రెడ్‌క్రాస్ సొసైటీలో ఇసునూని అనిల్ చక్రవర్తి..



మంగళగిరిలోని ఐబీఎన్ ప్రెస్‌క్లబ్ భవన్‌లో అధ్యక్షుడు ఐవీ రెడ్డి..



మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాలలో...



మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో కేశన శంకరరావు..



మంగళగిరి బెటాలియన్‌లో పతాకావిష్కరణలో అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ



డాక్టర్ కేఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో...



వడ్డేశ్వరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. సుబ్బారావు, ఎస్.కె. బషీరూన్...



విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై వేద విద్యార్థులు..

మంగళగిరి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అలీంబాషా జాతీయ జెండా ఎగురవేశారు. అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, డీఈ కృష్ణారెడ్డి, ఆర్ఓ మురళి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ పతాకావిష్కరణ చేశారు. సెక్రటరీ నిజాముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ఐబీఎన్ ప్రెస్ క్లబ్ భవన్‌లో ప్రెసిడెంట్ ఐ.వెంకటేశ్వరరెడ్డి జెండాను ఎగురవేశారు. ప్రతినిధులు బత్తుల సాంబశివరావు, సిరిబాబు, పెరికెల రమేష్, సాయిచందు పాల్గొన్నారు. నిర్మల ఫార్మసీ కళాశాలలో డి. కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ప్రతినిధులు కె.వాసు, వి.శౌరి, సిస్టర్ అగతా, జి.నిర్మల జ్యోతి, బి.పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగర పరిధిలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు కేశన శంకరరావు జెండా ఎగురవేశారు. కుమ్మరి క్రాంతి కుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పారేపల్లి మహేష్, ఉప్పాల రాజ్ కిరణ్ పాల్గొన్నారు. పెదవడ్లపూడి బీజేపీ కార్యాలయంలో బిట్రా వెంకట శివన్నారాయణ పతాకం ఆవిష్కరించారు. నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు, తులిమిల్లి రామకృష్ణ, పంచుమర్తి ప్రసాద్, వాసం శ్రీనివాసరావు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీలో ఇసునూని అనిల్ చక్రవర్తి తదితరులు వేడుకలకు హాజరయ్యారు.

- పట్టణంలోని జాతీయ రహదారి వెంట ఉన్న ఆరో బెటాలియన్‌లో అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ జెండా ఎగురవేసి సందేశాన్నిచ్చారు.
- మండలంలోని నీరుకొండ గ్రామంలోన ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో వీసీ డాక్టర్ మనోజ్ కుమార్ అరోరా పతాకావిష్కరణ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: దుగ్గిరాలలోని డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో దోస్త్ కార్యవర్గ సభ్యులు గద్దె రవీంద్ర ముఖ్య అతిథిగా పతాకావిష్కరణ చేశారు. దోస్త్ కార్యవర్గ సభ్యులు కొండపనేని రవీంద్ర, ప్రిన్సిపల్ కొత్త గిరిధరరావు, వైస్ ప్రిన్సిపల్ తమ్మా రాఘవరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి బి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

- తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బారావు అధ్యక్షత వహించగా, స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్.కె. బషీరూన్ జెండా ఎగురవేశారు. ఆటల పోటీలలో విజేతలకు ఉపాధ్యాయురాలు కె. ఉమాదేవి రూ.2వేలతో మెమెంటోలు అందజేశారు. వడ్డేశ్వరం గ్రామ పెద్ద కె. కాలీషా పాఠశాలకు రూ.10 వేల విరాళం అందజేశారు. గ్రామస్తులు ఇ. కోటయ్య, కె. మధు, ఎస్‌కే రంగా షరీఫ్, పాఠశాల కమిటీ సభ్యులు ఎస్‌కే పర్వీన్, దుర్గాభవాని, శివమ్మ, జె. దాసు, తదితరులు పాల్గొన్నారు.
- తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు జెండావందనం చేశారు. వేద విద్యార్థులు, అర్చక బృందం పాల్గొన్నారు.



తాడికొండలో ఎంపీడీవో అత్తోట దీప్తి..



తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అంజయ్య..



సీఆర్‌డీఏ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో..



చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న చలపతి కళాశాల విద్యార్థులు



దోకిపర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య..

తాడికొండ: తాడికొండలోని కార్యాలయంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, తహసీల్దార్ నాసరయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అంజయ్య జెండాను ఆవిష్కరించారు. తుళ్ళూరులో ఎంపీడీవో శ్రీమన్నారాయణ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గంగా వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వసంతరావు, తుళ్ళూరు సీఆర్డీఏ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ పత్తిపాటి వసంతరావు పతాకావిష్కరణ చేశారు. తాడికొండ మండలం మోతడక గ్రామానికి చెందిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గుంటూరులోని మాతృశ్రీ విద్యార్థుల వసతి గృహంలోని వారికి పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తినుబండారాలను అందజేశారు.

మేడికొండూరు: డోకిపర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య, సర్పంచి కె.సామ్రాజ్యం, పంచాయతీ సెక్రటరీ బందెల రమేష, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్‌వీ మాధవి, ఎం. సుబ్బారావు, జాని బాషా, హరి బ్రహ్మయ్య, కె. వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, రాచర్ల నాగబాబు, జి.సాంబశివరావు, సీహెచ్ కోమలి పాల్గొన్నారు.

- మేడికొండూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ దార్ల జయకుమార్, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మనాభుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్వప్న జెండా ఎగురవేశారు.



జెండా ఆవిష్కరించిన ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి



కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి సర్పంచి తాడిబోయిన రామకృష్ణ తదితరులు



మొక్కలు నాటుతున్న శ్రీ గణేష్ యూత్ సభ్యులు



జెండా వందనం చేస్తున్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్



ముగ్గురోడ్డులో జెండా వందనం చేస్తున్న సీఆర్పీఎఫ్ ఎస్ఐ దర్శనపు నవీన్

తాడేపల్లి రూరల్: దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్వో కె. సునీత, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గ్రామ సర్పంచి తాడిబోయిన రామకృష్ణ ముఖ్య అతిథిగా జెండా ఆవిష్కరించారు. ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పంచాయతీ సెక్రటరీ మణికంఠ ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. వెలివోలు కృష్ణ విద్యార్థులకు విద్యా సామగ్రి అందించారు. ప్రధానోపాధ్యాయులు కసుకుర్తి భాస్కరరావు, ఉపాధ్యాయులు ఉన్నం ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.
- ఉండవల్లి సెంటర్ 33 అడుగుల రోడ్‌లోని శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మారుతి, సాయి, రాజు, మణికంఠ, తేజ, ఉండవల్లి మాజీ సర్పంచి ట్రాక్టర్ శివారెడ్డి, మన్నెం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.
- తాడేపల్లి పట్టణ పరిధిలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి. నాగరాజు, తహసీల్దార్ స్వర్ణ, ఏవో శ్రీధర్, ప్రాజెక్టు మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- ముగ్గురోడ్డులో యువకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జమ్మూ కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ ఎస్ఐ దర్శనపు నవీన్ జెండాను ఆవిష్కరించారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, గంజి చిరంజీవి తదితరులు



పతాకం ఎగురవేసిన తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి

మంగళగిరి: ఎందరో మహనీయుల త్యాగఫలం కారణంగా నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులు పీల్చగలుగుతున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, నగర అధ్యక్షుడు దొంతిరెడ్డిలు తెలిపారు. వారి స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఆత్మకూరు జాతీయ రహదారి వెంబడి పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత ఆత్మకూరు ప్రధాన రహదారి వెంట అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులర్పించారు. నాయకులు ఎస్‌కే బాబు, బెజ్జం రాజాజీ, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్యలక్ష్మి, మానెం నాగేశ్వరరావు, రంగిశెట్టి శివనాగేశ్వరరావు, జాలాది ప్రేమ్‌చంద్, బళ్ళ పున్నయ్య, గాలి సాంబయ్య పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం మహనీయుల త్యాగం మరువరాదని అన్నారు. వైఎస్సార్ సీపీ మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ సింకా గంగాధరరావు, మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను, నాయకులు మేకా అంజిరెడ్డి, యు.కళ్యాణ్, రొడ్డా ఎలీషీ, సుబ్బారావు, నాని, కె. వినీష, ఎండీ సర్దార్, షేక్ బాబు, బెజ్జం రాజాజీ, రవి, నరేష అశోక్, సీత, మధు, సుధారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కార్యాలయంలో....

తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర దిన వేడుకలను పార్టీ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా వేణుగోపాల సోమిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఆనాడు స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను, మహాత్మాగాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ జేసీఎస్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మహిళా విభాగ కన్వీనర్ అప్పికట్ల సంపూర్ణ పార్వతి, మాజీ కౌన్సిలర్ సింకా గంగాధర్, సీనియర్ నాయకులు జీలగ పెదగాలయ్య, గోగుల శ్రీను, జక్కిరెడ్డి కృష్ణారెడ్డి, గుత్తి అశోక్, ఏసుబాబు, నాగేశ్వరరావు, కృష్ణారావు, వేముల శివయ్య పాల్గొన్నారు.

తాడికొండ సీఐకి ప్రత్యేక ప్రశంసాపత్రం

తాడికొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తాడికొండ సీఐ కె.వాసు గురువారం జరిగిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో 'ఇండియన్ పోలీస్ మెడల్' ప్రశంసా పత్రం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'ముఖ్యమంత్రి శౌర్య పతకం' స్వీకరించారు. ఆయన్ను పలువురు అభినందించారు.

సీఎం చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న వాసు





ఫిరంగిపురంలో తహసీల్దార్ రాజా రమేష్..



రేపూడి సచివాలయం వద్ద సర్పంచి అంజనీదేవి..



ఫిరంగిపురం పోలీసుస్టేషన్ సిబ్బంది..

ఫిరంగిపురం: తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజా రమేష్ మోహన్ జెండా ఎగురవేశారు. ఏఎస్‌వో శివ, సిబ్బంది పాల్గొన్నారు.

- పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి మేడా బాబు పతాకావిష్కరణ చేశారు. నాయకులు వి.హరిబాబు, చంద్రశేఖర్, నారాయణ, వై. ప్రకాష్, కె.కొండలరావు, పూర్ణచంద్రరావు, మాబు, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.
- స్థానిక పోలీసుస్టేషన్‌లో జరిగిన వేడుకల్లో ఏఎస్ఐ శ్రీనివాసరావు, రైటర్ దాసు పాల్గొన్నారు. – రేపూడిలోని సచివాలయం వద్ద జెండాను సర్పంచి చిట్టా అంజనీదేవి ఎగురవేశారు. చిట్టా. అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గజేంద్రనాథ్ పాల్గొన్నారు.
- మేరికపూడిలోని సచివాలయం వద్ద జెండాను సర్పంచి కె. పద్మావతి ఆవిష్కరించారు. కె. బ్రహ్మరెడ్డి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

పెదపరిమిలో టీడీపీ నాయకుల దాష్టీకం

- తమపై దాడి ఘటనలను మీడియాకు తెలిపారనే అక్కసుతో వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై దాడికి యత్నం
- 100 నంబర్‌కు ఫోన్ చేసినా పట్టించుకోని పోలీసులు
- ఇళ్లల్లో ఉండాలంటే భయంగా ఉందని బాధితుల ఆవేదన



బాధితుడు కావూరు ఫకీరయ్య

పెదపరిమి(తాడికొండ): తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో టీడీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకూ శ్రుతి మించుతున్నాయి. స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులపై నిత్యం దాడులు జరుగుతుండడంతో ఇటీవల కాలంలో వారు తమపై జరుగుతున్న దాడులపై మీడియాకు సమాచారం అందించారు. దీనిని సహించలేని టీడీపీ నాయకులు రెండు రోజులుగా రాజీకి రావాలంటూ బెదిరింపులకు దిగడంతో పాటు బుధవారం రాత్రి బాధితుడు ఫకీరయ్య ఇంటి చుట్టూ మోహరించి దాడికి యత్నించడంతో భయం గుప్పిట్లో ఉన్న బాధితుడు 100 నంబర్‌కు ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించారు. దీంతో స్థానిక పోలీసు వారికి సమాచారం అందడంతో బాధితుడి ఇంటికి వెళ్లకుండానే పోలీసులు ఫోన్ ద్వారా సంప్రదించి రేపు ఉదయం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దాడికి యత్నించిన సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయాలంటూ సూచించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా సదరు నిందితులను పిలిపించి హెచ్చరిస్తామని సీఐ చెప్పి పంపించారు. అయితే పోలీస్‌స్టేషన్ వద్దకు నిందితులను పిలిపించినప్పటికీ వారు స్టేషన్‌కు వెళ్లకుండా మళ్లీ తన ఇంటివద్ద బెదిరింపులకు దిగుతున్నారని, కొడితే నీకు ఎవడురా దిక్కు అని ఆడవాళ్లను సైతం ఇంటిమీదకు పంపించి తిట్టిస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికే టీడీపీ నాయకుల బెదిరింపుల దెబ్బకు చాలామంది ఫిర్యాదు చేసేందుకు కూడా ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఫ్యాక్షన్ ముద్ర ఉన్న గ్రామం కావడం, టీడీపీ నాయకుల ఆగడాలు పెట్రేగి పోతుండటంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెర వెనుక ఉన్న కొంతమంది నాయకులు ఎస్సీ కాలనీల్లో జనాలను రెచ్చగొట్టి వర్గాలుగా చేసి వివాదాలు సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకొని గ్రామంలో తిరిగి ఫ్యాక్షన్ పడగవిప్పక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.